www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 9 సెప్టెంబర్ 2024

కొలువులు ఉంటాయా.. ఊడుతాయా..!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విధానాల్లో ఒక్కొక్కటిగా మార్పునకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే వివిధ పథకాల పేరును మార్చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నేరు ప్రభుత్వ దుకాణాలు ఏర్పాట్లు చేశారు. అక్కడ ప్రత్యేకించి ఉద్యోగులను నియమించి విక్రయాలు జరిపారు. మద్యపాన నిషేధ దిశగా చొరవ తీసుకుంటామన్న అప్పటి ప్రభుత్వ లక్ష్యం బూమరాంగ్ అయిందనే చెప్పాలి. మళ్లీ తిరిగి అధికారంలోకొచ్చిన టీడీపీ ప్రభుత్వం పాత మద్యం విధానంలో స్వల్ప మార్పులు తీసుకొచ్చి టెండర్ విధానాలను తీసుకొచ్చే యోచనలో ఉంది. అందుకు సంబంధించి అక్టోబర్ మొదటి నుంచి మార్పు జరిగే అవకాశం ఉంది. కాగా అప్పటి ప్రభుత్వంలో నియమితులైన ఉద్యోగుల కొలువులు ఉంచుతారా.. ఊడదీస్తారా అన్నది తేల్చాల్సి ఉంది.

- ప్రజాశక్తి-వెదురుకుప్పం

వెదురుకుప్పం వద్దనున్న ప్రభుత్వ మద్యం షాపు

- అయోమయంలో మద్యం షాపు ఉద్యోగులు
- కలవర పెడుతున్న నూతన మద్యం పాలసీ ఆలోచన
- తమ జీవితాలపై సీఎం ఆలోచించాలని వేడుకోలు

గత వైసీపీ హయాంలో సర్కార్ దుకాణాలు ఏర్పాటు చేసి అక్కడ ఉద్యోగులను నియమించి విక్రయాలు చేపట్టింది. దీంతో మద్యపాన నిషేధాన్ని అంచెలంచెలుగా చేపడతామన్న నిర్ణయం బూమరాంగ్ అయిందనే చెప్పాలి. దీనికి తోడు గ్రామాల్లో విపరీతంగా నాటుసారా పెరిగిపోయింది. తాజాగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం విధానాల్లో మార్పులకు ఉపక్రమించింది. అందులో భాగంగా పాత మద్యం పాలసీ విధానాలను తీసుకొచ్చేందుకు అడుగులేస్తోంది. అందులో భాగంగా స్వల్ప మార్పులు తీసుకొచ్చి టెండర్లు పిలిచేందుకు పావులుకదుపుతోంది. కాగా ప్రస్తుతం సర్కార్ మద్యం షాపుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కొలువులు ఉంటాయా.. ఊడుతాయా అన్న ఆందోళన వారిలో వ్యక్తమవుతున్న పరిస్థితి. ప్రైవేటు ఏజన్సీలకి నిర్వహణ అప్పగిస్తే తమ పరిస్థితి ఏంటని ఇప్పటికే ఆ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు..

చిత్తూరు జిల్లాలో మొత్తం 118 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిలో పట్టణ, మండల హెడ్ క్వార్టర్‌లలో ఉన్న ప్రతి మద్యం దుకాణానికి ఒక సూపర్వైజర్, ముగ్గురు సేల్స్, ఒక వాచ్ మేన్ ఉంటారు. ఆ లెక్కలు ఎక్సైజ్ పరిధిలో 118 మద్యం దుకాణాలలో 585మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో సూపర్వైజర్‌కు రూ.19500, సేల్స్ మెన్‌కు రూ.16500, వాచ్ మెన్‌కు రూ.10,000 చొప్పున జీతం ప్రభుత్వం నుంచి అందుతోంది.

మునుపు టీడీపీ పాలనలో మద్యం షాపుల నిర్వహణ ఇలా..

2014లో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండేది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టెండర్లను పిలిచేవారు. లాటరీ పద్ధతి ద్వారా దుకాణాలను కేటాయించేవారు. మహిళలకు సైతం టెండర్లలో పాల్గొనే అవకాశం కల్పించేవారు. టెండర్లకు డిమాండ్‌ను బట్టి అమౌంట్ కోడ్ చేసేవారు. ఇదంతా రాజకీయ నాయకుల అజమాయిషీలు ఉండేది. కొన్ని ముఖ్యమైన దుకాణాల నుంచి డిమాండ్‌తో పాటు పోటీ అధికంగా ఉండేది.

వైసీపీ పాలనలో ఇలా..

2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం దుకాణాలను ఏర్పాటు చేసింది. నిరుద్యోగులకు ఉపాధి కల్పించింది ఈ దుకాణాలలో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వమే జీతం చెల్లించేది. ఉపాధి కల్పించేది. ప్రభుత్వం అజమాయిషీ ఉండేది. ఐదు సంవత్సరాల పాటు ఇలా కొనసాగింది. జీవన ఉపాధి కల్పించింది.

పునరాలోచన చేయాలని పలువురి విజ్ఞప్తి..

మద్యం పాలసీ విధానంలో ఏపీ ప్రభుత్వ పునరాలోచన చేయాలని పలువురి నుంచి విజ్ఞప్తి చేస్తున్నారు. అక్కడ పని చేస్తున్న ఉద్యోగుల పరిస్థితి ఏంటని, సరైన విధివిధానాలతో వారి కొలువుపై హామీ ఇవ్వాలని కోరుతున్నారు. అదే క్రమంలో గతంలాగానే గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు పెరిగే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ఏదేమైనప్పటికీ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తప్పించకుండా వారికి కొలువులకు భద్రత కల్పించాలని మెజారిటీ స్థాయిలో విజ్ఞప్తిస్తున్న పరిస్థితి. వెనువెంటనే మద్యం షాపుల్లో పనిచేస్తూ ఆందోళనలో ఉంటున్న ఉద్యోగులకు సరైన హామీ ఇవ్వాలని వారు కోరుతున్నారు.

చిరుద్యోగులపై వేధింపులు మానుకోవాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు

కార్యక్రమంలో మాట్లాడుతున్న వాడ గంగరాజు

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: చౌడేపల్లి మండలంలో స్కీం వర్కర్లు, చిరు ఉద్యోగులపై రాజకీయ నాయకులు మానుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం చౌడేపల్లి అంబేద్కర్ భవన్లో స్కీం వర్కర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా, సిఐటియు మండల కార్యదర్శి డాక్టర్ చంద్రలు మాట్లాడుతూ మండలంలో వివోఏ, అంగన్వాడి, ఆశా కార్మికులపై జరుగుతున్న వేధింపులు వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెదిరింపులతో స్కీం వర్కర్లను తొలగించడం ఏమిటి అని ప్రశ్నించారు. వివోఏలను బైలా ప్రకారం కాకుండా ఏపీఎం, సీసీలు రాజకీయ నాయకులు చెప్పారని ఉద్దేశంతో ఇష్టారాజ్యంగా బెదిరిస్తూ తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. మండలంలోని కాకుండా పుంగనూరు నియోజకవర్గంలో రొంపిచర్ల మండలంలో ఇప్పటికే 17మందిని తొలగించిన పరిస్థితి ఉంది. ఇంత చేస్తున్న జిల్లా అధికారులు చూస్తూ ఊరుకోవడం సరైనది కాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తొలగిస్తున్న మండలాల ఏపీఎం, సీసీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆశా వర్కర్లపై అన్ని రకాల పనులు చేయిస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని దాని మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా స్కీం వర్కర్లపై దాడి కొనసాగుతున్నదని గత ప్రభుత్వం పనిని ఈ ప్రభుత్వం కూడా చేయడం సరైనది కాదని తెలిపారు. పై స్థాయిలో సీఎం దగ్గర నుంచి మంత్రుల వరకు వేధింపులు ఉండవని చెప్పిన కింది స్థాయిలో దానికి విరుద్ధంగా జరుగుతున్నదని పుంగనూరు నియోజకవర్గంలో తీవ్రస్థాయిలో ఉన్నాయని వీటిని మానుకోకపోతే భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆశ యూనియన్ నాయకులు అనురాధ, సావిత్రి, విఓఏ సంఘం నాయకులు కార్మికుల పాల్గొన్నారు.

కేరళ వయనాడ్ భాదితులకు నిధి వసూలు

కేరళ వయనాడు వరద బాధితులను ఆదుకోవడానికి కార్మికులు ప్రజలు ఆర్థికంగా సహాయం చేసి నిధులు వసూలు చేసి కేరళకు పంపుతున్నామని ప్రజల కూడా అందరు సహకరించాలని కోరారు.

వేతనాల కోసం వెతలు

విలేకరులతో మాట్లాడుతున్న బాధితుడి కుటుంబ సభ్యులు

- విశ్వాసం కోల్పోతున్న విశ్వవిద్యాలయం
- తాత్కాలిక సిబ్బందికి తప్పని కష్టాలు
- ప్రాణాలు తీసుకోవడానికి ప్రయత్నించిన తాత్కాలిక సిబ్బంది

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం నియోజకవర్గంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం రోజురోజుకు విశ్వాసం కోల్పోతోందని పూర్వపు విద్యార్థులతో పాటు పలువురు సామాజిక కార్యకర్తలు సైతం పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. విశ్వవిద్యాలయం ఆరంభానికి సహకరిస్తూ స్థానిక రైతు కుటుంబాలు సుమారు 1119 ఎకరాలను దారా దత్తం చేశారు. వీరందరికీ విశ్వవిద్యాలయంలో కొలువులు కల్పిస్తామని ప్రమాణం చేసిన ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించి చేతులు దులుపుకుందని ఇప్పటికీ భూమిని కోల్పోయిన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో గత 13మాసాలుగా తాత్కాలిక సిబ్బందికి జీతాలు అందకపోవడంతో వారి ఆగ్రహం తారాస్థాయికి చేరింది. ఇప్పటికే పలుమార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించిన తాత్కాలిక సిబ్బంది విశ్వవిద్యాలయ బంద్ నిర్వహించడంతో పాటు విధులు నిర్వహిస్తూనే భోజన విరామ సమయంలో నిరసన తెలియజేసిన సందర్భాలు లేకపోలేదు. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల కారణంగా కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. అంతటి ఆయన సొంత నియోజకవర్గంలో తాత్కాలిక సిబ్బంది తమ కష్టాలు తీరుతాయన్న ఆశా భావాన్ని సైతం వ్యక్తం చేశారు. దీనిని నిజం చేస్తూ సీఎం తాను పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా కుప్పంలో పర్యటించిన సందర్భంగా విశ్వవిద్యాలయ తాత్కాలిక సిబ్బందికి ఒక వారం రోజులలో వేతనం చెల్లించాలంటూ బహిరంగంగానే ఆదేశించినట్టు బాధితుల ద్వారా తెలిసింది. సాక్షాత్తు సీఎం ఆదేశించినా వాటిని అమలు చేయాల్సిన అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని తాత్కాలిక సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గుడుపల్లి మండలం కుప్పిగానిపల్లి గ్రామ వాసి రామకృష్ణ శుక్రవారం సాయంత్రం ఆత్మహత్య ప్రయత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ విషయమై స్పందించిన బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ రామకృష్ణ గత 20సంవత్సరాలుగా ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నారని, విశ్వవిద్యాలయ పరిధిలో గత 13మాసాలుగా అవుట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో అప్పుల బాధ పెరిగిపోయి, బతుకుతెరువు లేకపోవడంతో మనస్థాపానికి గురి అయిన రామకృష్ణ ఇంటిలో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలిపారు. ఇది గమనించి వెంటనే వైద్య చికిత్స నిమిత్తం స్థానిక పిఇఎస్ ఆసుపత్రికి తరలించామని, బాధితున్ని పరిశీలించిన వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉందని, 48గంటలు గడిచిన తరువాత గాని ఏ విషయం చెప్పడం కుదరదని చెప్పినట్టు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఆసుపత్రి ఖర్చులు సైతం భరించలేని పరిస్థితిలో ఉన్నామని, బాధితునికి జరగరాని ఘటన సంభవిస్తే కుటుంబ సభ్యులు అనాథలమై పోతామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ద్రావిడ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు పరిస్థితిని అర్థం చేసుకొని, తమను ఆదుకోవాలని బాధ్యత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

దేశ ఐక్యతకు చిహ్నం వినాయక చవితి

- చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు ఎంపి ప్రసాదరావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వినాయక చవితి పర్వదినం దేశ ఐక్యతకు చిహ్నం అని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. చిత్తూరు పార్లమెంటు ప్రజలకు ఆయన శనివారం ఒక ప్రకటనలో వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అందులో చవితి స్ఫూర్తిని వివరించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ ఈ ఉత్సవాలను ప్రారంభించి, ప్రజలలో ఐక్యతను, దేశభక్తిని ఉద్దీపింపజేశారని తెలిపారు. ముఖ్యంగా ఏపీలో కురిసిన వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అంతేకాకుండా విజయవాడ వరదలలో చిక్కుకుందనీ, ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, ఈ సందర్భంలో బాధితులకు ఆపన్న హస్తానందించేందుకు ప్రజలంతా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక తేదీ మార్పు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రతి సోమవారం జిల్లా సచివాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం విధితమే. అనివార్య కారణాల చేత 9న (సోమవారం) జరగాల్సిన కార్యక్రమాన్ని 10వ తేదీ (మంగళవారం)కి మార్పు చేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి మంగళవారం జరిగే కార్యక్రమంలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

ఇంటర్వ్యూ

జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రభుత్వ బడుల్లో మౌలిక వసుతులు కల్పించి విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయడం జరుగుతోంది. ఇందు భాగంగా ప్రభుత్వ బడుల్లో మెరుగైన సదుపాయాలతో తరగతి గదుల ఆధునీకరణ, ప్రహరీగోడల నిర్మాణం, మరుగుదొడ్లను నిర్మించడంతో పాటు నిర్వహణ కోసం సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. గత పదోగతి పరీక్షల్లో చిత్తూరు జిల్లా నుంచి పరీక్షలకు రాసిన విద్యార్థులు 91శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెంచేందుకు పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ప్రత్యేక తరగతులు బోధించడం జరుగుతోంది. ప్రభుత్వ బడుల్లోని 3,36,422మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. బైజూస్ కంటేంట్ ద్వారా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ విద్యను అందిస్తున్న చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజులు తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆయన వివరిస్తూ..

ప్రజాశక్తి: డిఎస్సీలో ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ చూపారు..?

డిఈవో: జిల్లాలో 1,473 పోస్టులు ఖాళీ చూపడం జరిగింది. ప్రభుత్వం డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తే జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉండదు.

ప్రజాశక్తి: ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తి చేశారా..?

డిఈవో: ఉపాధ్యాయుల సర్దుబాటు రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పూర్తి చేయడం జరిగింది. ఆయా మండల పరిధిలో పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం జరిగింది.

ప్రజాశక్తి: జిల్లాలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల సంఖ్య ఎంత..?

డిఈవో: జిల్లాలో 4,798 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసించుచున్న 3,36,422 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

ప్రజాశక్తి: ప్లస్‌టూ పాఠశాల పరిస్థితి ఏమిటి..?

డిఈవో: 2024-2025 సంవత్సరం ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోని 42ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీలుగా ఉన్నతీకరణ చేయడమైనదని ఇందులో భాగంగా ఎంపిసి, బైపిసి, సిఇసి, కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది.

ప్రజాశక్తి: నాడు-నేడు పనుల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

డిఈవో: జిల్లాలోని కొన్ని పాఠశాల్లో తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణాలు అసంపూర్ణంగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన తరువాత పనులు ప్రారంభం కానున్నాయి. అసంపూర్ణంగా ఉన్న పనుల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారం వారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు పంపడం జరుగుతోంది. ప్రమాదాలు చోటు చేసుకోకుండా అటువైపుగా విద్యార్థులు వెళ్లకుండా ఉపాధ్యాయుల ద్వారా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

వరద బాధితులకు ఆర్థిక సాయం

సాయం అందిస్తున్న ముస్లీం ఐఖ్య వేదిక నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వరదల్లో సర్వం కొల్పోయి ఇబ్బందుల్లో ఉన్న విజయవాడ ప్రజలకు చిత్తూరు, పూతలపట్టు నియోజవర్గం ముస్లీం ఐఖ్య వేదిక నాయకత్వం రూ.12,500వరద బాధితుల సాయం కోసం విరాళాల రూపంలో సేకరించి కోర్ కమిటీ సలావుద్దీన్ ద్వారా ఆదివారం బాధితులకు పంపారు. ఈ కార్యక్రమంలో ముస్లీమ్ ఐఖ్యవేదిక నాయకులు రషీద్, పూతలపట్టు నియోజకర్గ సభ్యులను ధన్యవాదాలు తెలిపారు. అలాగే మైనార్టీల సమస్యలపై ఐఖ్యంగా పోరాటాలు చేయడంతో పాటు పకృతి విపత్తుల కారణంగా నష్టపోయే వారికి కులమతాలకు అతీతంగా సాయం అందించాలని కోరారు.

నర్సింగ్ ఉద్యోగాలకు జపానీస్ భాషలో శిక్షణ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఏపీ నైపుణ్యాభివద్ధి సంస్థ, నావిస్ హెచ్ఆర్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం, జిఎన్ఎమ్, బిఎస్సి నర్సింగ్ చదివిన వారికి జపానీస్ భాష ఎన్5, ఎన్, ఎన్3 స్థాయిలలో నేర్పించి, వారికి జపాన్ దేశంలో నర్సులుగా ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి యం.గుణశేఖర్ రెడ్డి తెలిపారు. అభ్యర్థులు జపాన్ దేశంలో పనిచేయడానికి ఆసక్తి గల 32సంవత్సరాలు లోపు వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బెంగళూరులో ఆరు నెలల శిక్షణకు ఫీజు రూ.3.50లక్షలు కాగా పాక్షిక ఫీజు రూ.25వేలు నైపుణ్యాభివద్ధి సంస్థ చెల్లించగా రూ.25వేలు అభ్యర్థి చెల్లించాలన్నారు. మిగిలిన మొత్తం విడతల వారీగా చెల్లించాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9381109098, 99888 53335 సంప్రదించాలన్నారు.

కథా ప్రపంచం-2023 పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు

ప్రజాశక్తి-పలమనేరు: అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా పలమనేరు గ్రంథాలయంలో సాహిత్య కార్యక్రమాన్ని ఆదివారం పలమనేరు రచయితల సంఘం నిర్వహించింది. ఈ సందర్భంగా కథా ప్రపంచం-2023 పుస్తకంని ఆవిష్కరణ చేశారు. కొత్త రచయితలను ప్రోత్సహించేందుకే ఎమ్మెస్సార్ కథల పోటీ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. తెలుగు సాహిత్య వికాసానికి కథల పోటీలు ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఏడాధి క్రమం తప్పకుండా ఈ పోటీలు నిర్వహించటం, బహుమతి పొందిన కథలతో కథా సంకలనాలు వెలువరించడం గొప్ప విషయం అన్నారు. గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్ చేతుల మీదుగా కథా ప్రపంచం-2023 పుస్తకాన్ని ఆవిష్కరించారు. పలమనేరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డి.కుమారస్వామి రెడ్డి, రచయితలు యుగంధర్, దోర్నాదుల సిద్ధార్థ, చంద్రశేఖరయ్య, డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర, రైతు నాయకులు ఉమాపతి, రసజ్ఞుల సమాఖ్య శ్రీపురం సీతారామయ్య, మురళీధర్, కందుకూరి సుదర్శనాచారి, నెల్లిపట్ల కేశవులు, వీరభద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటుగారి భాస్కర్



పోటుగారి భాస్కర్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పోటుగారి భాస్కర్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ఏఐసీసీ కమిటి నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తొలినాళ్ళ నుంచి పార్టీ కోసం కృషి చేసినందుకు మరో సారి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించడం మరింత బాధ్యత పెంచిందన్నారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

జేఈఈలో సదుం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-సదుం: మండలంలోని బూరగమంద పంచాయతీ, పచ్చారు మాకలపల్లికి చెందిన విద్యార్థి పి.హర్షవర్ధన్ ఇటీవల రాసిన జేఈఈ ఎంట్రన్స్‌లో 31వేల ర్యాంకు సాధించాడు. దీంతో అతనికి పాండిచ్చేరిలోని పుదుచ్చేరి టెక్నాలజికల్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ చదవడానికి సీటు వచ్చినట్లు విద్యార్థి తండ్రి మల్లికార్జున ఆదివారం విలేకరులకు తెలిపారు. విద్యార్థి తల్లి స్వర్ణలత, తండ్రి మల్లికార్జున వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. బిసి-బి కేటగిరీలో పుదుచ్చేరి టెక్నాలజీకల్ యూనివర్సిటీలో సీటు వచ్చినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన విద్యార్థికి జేఈఈలో మంచి సీట్ రావడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు హర్షవర్ధనకు అభినందనలు తెలిపారు.

బావిని తలపిస్తున్న చెరువులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఎక్స్ప్రెస్ హైవే రహదారికి మట్టి నింపేందుకు సమీపంలోని చెరువుల మట్టిని తరలిస్తున్నారు. అందుచేత చెరువులు 10నుంచి 15అడుగులు లోతు వరకు గోతులు ఏర్పడుతున్నాయి. దీంతో చెరువులు సుమారుపాటు బావులు తలపిస్తున్నాయి. చెరువుల్లో ఎడాపెడా తవ్వకాలు చేపడుతుంటం పరిపాటిగా మారింది. ఆ స్థాయిలో తవ్వకాలు చేపట్టడం వల్ల కట్టలు తెగిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ వ్యవహారమంతా ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోలేదని స్థానికులు మండిపడుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులైనా స్పందించి తగు జాగ్రత్తలు చేపట్టి తవ్వకాలు ఆపేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అంగరంగ వైభవంగా వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాలు

- పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ సుమిత్ కుమార్

పట్టువస్త్రాలు తీసుకొస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. సెప్టెంబర్ 7 నుంచి 27 ఈ ఉత్సవాలు జరగనుండగా 9రోజులు వార్షికోత్సవాలు, మిగిలిన 11రోజులు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పి మణికంఠ చందోలు, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు డాక్టర్ కలికిరి మురళీమోహన్, గురజాల జగన్‌మోహన్, ఇతర అధికారులు వేర్వేరుగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారికి ఆలయ వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఆ తరువాత ఈవో గురుప్రసాద్ వారికి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అధికారికంగా పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం రావడం అదృష్టం అన్నారు. భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు చేస్తున్నామన్నారు. రానున్న 20రోజుల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. హెల్త్, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ ఇలా అన్ని శాఖలు వారి విధులను బాధ్యతగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. అసౌకర్యమైతే భక్తులు టోల్ ఫ్రీ నెంబర్లు: 9121847492, వాట్సప్ 9502017492 కు సంప్రదించాలని సూచించారు. ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు పార్కింగ్ భోజన వసతి మెడికల్ క్యాంపు సౌకర్యాలు ఉన్నాయన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికి సంతప్తి కర స్థాయిలో దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో చిత్తూరు ఆర్‌డీవో చిన్నయ్య, ఏఈఓలు విద్యాసాగర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ధనుంజయ్, ఐరాల తహశీల్దార్ సుధాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ధ్వజారోహణం

ప్రజాశక్తి-ఐరాల: కాణిపాక స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆలయంలోని మూల విరాట్‌కు అభిషేకాలు చేసిన తర్వాత స్వాతి నక్షత్ర యుక్త శుభ తులలగ్నంలో ధ్వజస్తంభం వద్ద మూషిక పటానికి ప్రత్యేక పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మూషిక పటాన్ని ఆలయ అర్చకులు వేద పండితులు వేదమంత్రాలతో ధ్వజస్తంభంపైకి ఎగురవేసి కాణిపాకం బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాది దేవతలకు ఆహ్వానం పలికారు.

వాడవాడలా గణేష్ ఉత్సవాలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: వినాయక చవితి సందర్భంగా శనివారం చిత్తూరు నియోజవర్గంలో వాడవాడలా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. బజారు వీధిలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ప్రారంభ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సిఆర్‌సి రవి నేతృత్వంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వసంత్ కుమార్, ఆలయ ఈవో తిమ్మరెడ్డి, ఉమ్మడి పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

కుప్పం రూరల్: వినాయక చవితి సందర్భంగా కుప్పం పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామ గ్రామాలలో వాడవాడలా వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. ఈ సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రూపాలలో సుందరంగా దర్శనమిస్తున్న గణపయ్యలను దర్శించుకోవడానికి భక్తులు సైతం మండపాల వద్ద బారులు తీరారు.

సోమల: వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం మండలంలోని పలు ప్రాంతాలలో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. కొన్ని ప్రాంతాలలో భక్తులకు అన్నదానం నిర్వహించగా రాత్రి వేళల్లో భజన కార్యక్రమాలను చేపట్టారు. ఇరికిపెంట బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద యువకులు ఉట్ల తిరుణాల నిర్వహించి ఉట్టి కొట్టే


చిత్తూరులో

కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా వినాయకుల విగ్రహాలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

రామకుప్పం: మండలంలో వినాయక చవితి పండుగను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దఎత్తున గ్రామాల్లో వినాయకుడి ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడిగా పేరుగాంచిన విఘ్నేశ్వరుడి పూజలకు గ్రామాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ విచ్చేసారు. పూజల అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాదాలు పంచిపెట్టారు.

బంగారుపాళ్యం: భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవం శనివారం గ్రామాల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు వీధుల్లో వినాయక ప్రతిమలను ఉంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి ప్రసాదాలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. గణేష్ ఉత్సవంలో యువత ఉత్సాహంగా పాల్గొని కేరింతలు కొట్టారు.

పలమనేరు: పలమనేరులో ప్రత్యేక ఆకర్షణగా వినాయక విగ్రహాలు ప్రతిష్టించి, విశేషంగా పందిల్లు అలంకారాలు భజనలు అన్నదానం కార్యక్రమాలు జరిగాయి.

కార్వేటినగరంలో

వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఆదివారం రెండవ రోజు పూజా కార్యక్రమాలు జరిగాయి. స్థానిక సర్పంచ్ శశి ఆనందరెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో బండి నాగిరెడ్డి, చంద్రారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: వినాయక చవతి పురస్కరించుకుని వాడ వాడలా వేడుకలను సోమవారం వైభవపేతంగా నిర్వహించారు. కార్వేటినగరంలో గాండ్లమిట్ట కూడలీలో వినాక యువత ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తి శ్రద్దలతో పూజా కార్యాక్రమాన్ని చేపట్టారు, అలాగే శివాలయం వీధిలో సుమారు రూ.1.80 లక్షల విలువ జేసే భారీ వినాయక విగ్రహాన్ని క్రేన్ సహాయంతో ఏర్పాటు చేశారు. స్థానిక భక్తులు భారీ విగ్రహానికి గజ మాలలు వేసి ఉండ్రాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా చిన్ననగర్ వీధిలో ఏర్పాటు చేసిన భారీ మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేపట్టి హారతులు పట్టారు. వివిధ చోట్ల భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

నానిపై అవాస్తవ ప్రచారం తగదు: టిడిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నానిపై మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందిన దినప్రతికలో అవాస్తవాలను ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నామని తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పుతో అయినా వైసిపి వారు బుద్ధి తెచ్చుకోకుండా అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. అధికారంలోకి వచ్చి కనీసం వంద రోజులు అయినా కాకముందే ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం, అధికారుల బదిలీలలో డబ్బులు తీసుకున్నారని ప్రజల దృష్టిని మరల్చడానికి కుట్రపూరిత ప్రచారాలు చేయడం వాస్తవం కాదన్నారు. చంద్రగిరి నియోజక వర్గంలో టిడిపి క్యాడర్ అసంతృప్తితో ఉన్నారని ప్రచారం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తు న్నారన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రాష్ట్రాన్ని ఇబ్బందుల పాలు చేయడానికి మాజీ సీఎం జగన్ కంకణం కట్టుకున్నారన్నారు. విజయవాడలో వరదలతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సహాయక చర్యలకు సహరించకపోగా విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో చంద్రగిరి మండల టిడిపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఎర్రావారిపాలెం మండలం టిడిపి అధ్యక్షులు రఘురామ్, బెల్లంకొండ మురళి, కత్తి సుధాకర్ పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

పోలీసులకు టిడిపి నాయకుల వినతి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: ఉద్యోగుల బదిలీల వ్యవహారంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) తన అనుచరుల ద్వారా ఉద్యోగుల నుంచి లంచాలు వసూలు చేసి తిరుపతి రూరల్ మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులను బదిలీలు చేయిస్తున్నట్లు తప్పుడు ప్రచారం కథనాలు ప్రచురించిన పత్రిక, వాట్సప్ గ్రూప్ అడ్మిన్‌లపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు ఆర్‌సి పురం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌కి ఆదివారం ఫిర్యాదు చేశారు. మన అనుపల్లి వాట్సాప్ గ్రూప్‌లో గ్రూప్ అడ్మిన్ గా ఉన్న వ్యక్తి సాక్షి దినపత్రికలో వచ్చిన కట్టింగు, తప్పుడు సమాచారాన్ని ఫార్వర్డ్ చేసి ఉండడంతో ఆధారాలను తీసుకుని ఫిర్యాదు అందించినట్లు టిడిపి నాయకులు మేకల తిరుమలరెడ్డి, చిన్న బాబు, సి జనార్ధన్ చౌదరి, కోరా హరి ప్రసాద్, రామిరెడ్డి, కే ధనంజయులు తెలిపారు. ప్రభుత్వ బదిలీల నిబంధనలు మేరకు బదిలీ లు నిర్వహిస్తుంటే, నగదు తీసు కొని బదిలీలు చేస్తు న్నారని ఎమ్మెల్యే పులివర్తి నానిపై అసత్య ఆరోపణలు చేయించడం, కథనాలను ప్రచురించడం మంచి పద్ధతి కాదని వారికి హితువు పలికారు. ఎమ్మెల్యే పులివర్తి నాని గౌరవ ప్రతిష్టను దిగజార్చేలా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన గ్రూప్ అడ్మిన్‌లపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని పోలీసులను కోరారు. ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

క్రైం కార్నర్

పాల వ్యాను బోల్తా

బోల్తా పడ్డ పాల వ్యాను

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: అతి వేగంతో మలుపు తీరుగు తున్న పాల వ్యాను బోల్తా పడిన సంఘటన ఆదివారం బైరెడ్డిపల్లి టు వీకోట జాతీయ రహదారిపై జరిగింది. స్థానికుల కథనం మేరకు.. ఓ డెయిరీకి చెందిన పాలవ్యాను గ్రామాల్లో పాల క్యానులు సేకరించి తిరిగి వెళుతున్న వ్యాను బైరెడ్డిపల్లి టు వి కోట రహదారిలోని కైగల్ పాఠశాల మలుపు వద్ద అతివేగంతో వెళుతూ బోల్తా పడింది. దీంతో 51క్యాన్‌లలో ఉన్న సుమారు 2040లీటర్ల పాలు నేలపాలైయ్యాయి. సంఘటనకు కారణం అతివేగమే అని స్థానికులు అంటున్నారు.

బస్సు ఢీకొని ఆవు మృతి

బస్సు ఢీకొనడంతో మృతి చెందిన ఆవు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట డ్యాంకు కిలోమీటర్ దూరంలో పుంగనూరు నుంచి తిరుపతి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆవును ఢీకొనడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు యజమాని చంద్ర పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. మృతి చెందిన ఆవు రూ.45వేల పైచిలుకు ఉంటుందని తాము ఆవు మేపుకుంటూ జీవనాధారం సాగిస్తున్నామని మృతి చెందిన ఆవు యజమాని అన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే బస్సు నిలిపివేయడంతో బస్సులోని ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి రైల్వేస్టేషనులో గంజాయి తీసుకొని వెళుతున్న వ్యక్తిని శనివారం అర్ధరాత్రి తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నామని సిఐ ఎవిరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కర్ణాటకకు చెందిన నరసింహరాజు 3 కేజీల గంజాయి తీసుకు వెళు తుండగా గుర్తించి అరెస్టు చేశామని తెలిపారు. ఈ గంజాయిని ఒరిస్సా నుండి కొనుగోలు చేసినట్లు గుర్తించామని, విలువ సుమారు 33 వేల రూపాయిలు ఉంటుందన్నారు. ఈ గంజాయి తిరుపతిలో విక్రయించేందుకు వెళుతున్నట్లు నిందితుడు తెలిపినట్లు పేర్కొన్నారు.

గూడూరు టౌన్: గూడూరు బైపాస్ జంక్షన్‌లో వైజాగ్ నుండి చెన్నై కి వెళుతున్న బస్సులో గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని గూడూరు రూరల్ పోలీస్‌లు ఆదివారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ గుంటూరు, అనంతపురం జిల్లాలకు చెందిన నీలయ్య, సంజయ్ కుమార్, ఉమాశంకర్‌లు వైజాగ్ నుండి చెన్నైకి బస్సులో గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. గంజాయి విలువ సుమారు 3 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఎవరైనా అక్రమంగా గంజాయి తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అటవీ పరిధి తిరుపతి, కడప జిల్లాలో నిర్వహించిన రెండు వేర్వేరు తనిఖీల్లో 40 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఇన్‌ఛార్జి, తిరుపతి జిల్లా ఎస్‌పి ఎల్ సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్‌పి పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ఐ లింగాధర్ శనివారం తెల్లవారుజామున కరకంబాడి అటవీ ప్రాంతంలోని తిరుపతి-కడప జాతీయ రహదారిలో ఆంజనేయపురం చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారన్నారు. ఈ క్రమంలో వచ్చిన ఒక కారును తనిఖీ చేయగా అందులోని ఇద్దరు వ్యక్తులు కారులో నుంచి దిగి పారిపోయారన్నారు. మరో ఇద్దరిని టాస్క్ ఫోర్స్ బృందం అదుపులోకి తీసుకుందని తెలిపారు. వారు ఇద్దరు తమిళనాడులోని సేలం జిల్లాకు చెందిన వారు. వారిని అరెస్టు చేసి, కారులోని 12 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఎస్ ఐ నరేష్ బృందం కడప జిల్లా వేంపల్లి వద్ద చక్రాయపేట సమీపంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా మాలాబీళ్ల వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలతో వస్తుండగా చుట్టుముట్టామన్నారు. పారిపోతున్న వారిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇతను కడప జిల్లా చక్రాయిపేట మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. ఆ ప్రాంతంలో పడి ఉన్న 28 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌లో కేసును సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఈ ఆఫరేషన్లలో స్థానిక అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నబ్బకు నివాళి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: జీడీ నెల్లూరు చెందిన టీడీపీ కార్యకర్త చిన్నబ్బ శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదివారం ఆ గ్రామానికి చేరుకొని చిన్నబ్బ భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కృష్ణమ నాయుడు, స్వామి దాస్, వెంకటేష్, శ్రీధర్‌యాదవ్, రాంబాబురెడ్డి, పొన్న యుగంధర్, ఇందిరమ్మ, శిల్ప, నియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని గంటావారిపల్లిలో వైసీపీ నాయకులు బండి హేమసుందర రెడ్డి తండ్రి బండి దొరస్వామి రెడ్డిని ఆదివారం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి పరామర్శించారు. దొరస్వామి రెడ్డి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన కార్యకర్తలతో ఆయన ముచ్చటించారు. ఆయన వెంట రామయ్య, సర్పంచ్ గోవిందయ్య, ఎంపిటిసి చిన్నబ్బ, కోఆప్షన్ సభ్యులు వెంకటేష్, నాయకులు సుబ్రహ్మణ్యం, నరేష్ రెడ్డి, మునిక్రిష్టారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గణపతి, వెంకటేష్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు 40మందికి పరీక్షలు చేశారు. అందులో 12మందిని కంటి చికిత్సకు ఎంపిక చేశారు. పూర్తి ఉచితంగా వారికి శస్త్ర చికిత్సలు చేయిస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్‌లు మురళి, కృష్ణ, శ్రీనివాసులు రమణ, చంద్ర, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని మర్రిపల్లి గ్రామంలో నూతన గంగమ్మ ఆలయ నిర్మాణానికి ఆదివారం గ్రామస్తులు భూమి పూజ చేపట్టారు. ముఖ్య అతిథిగా మాజీ వాటర్ షెడ్ చైర్మన్ గుణ శేఖర్ నాయుడు, మోహన దంపతులు పాల్గొని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మునికృష్ణ, ఉమాపతి, తిరుమలేష్, సుధాకర్, మునిరత్నం, డేవిడ్, శ్రీనివాసులు, వెంకటాచలపతి, జయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

భారీ లడ్డూను దక్కించుకున్న ఎన్ఆర్ఐ

ప్రజాశక్తి- సత్యవేడు: సత్యవేడు మండలం మల్ల వారి పాలెం పడమర గ్రామానికి సంబంధించి వినాయక చవితి సంద ర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన 12 అడుగుల భారీ గణేష్ విగ్రహం చేతిలోని 22 కేజీల లడ్డూను లక్షా 40 వేల రూపాయలకు వేలం పాట ద్వారా ఎన్ఆర్ఐ జస్వంత్ దక్కిం చు కున్నారు.

అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి లో రోగుల సౌక ర్యార్థం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం సౌజన్యంతో నిత్యా న్న దాన పథకాన్ని ఆదివారం మళ్లీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడు తూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆగిన ఈ పథకా న్ని కూటమి ప్రభుత్వంలో తిరిగి ప్రారం భించడం సంతోషంగా వుందని తెలిపారు.

వినాయకుని సేవలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ వినాయక చవితిని పురస్కరించుకొని పుత్తూరు కాపు వీధిలో గేటు పుత్తూరు క్యాబిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను ఆదివారం సందర్శించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సిఎం సహాయనిధికి విరాళం

ప్రజాశక్తి -కోట : వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి అందించాలని కోరుతూ రూ.25 వేలు చెక్కును తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ ఆ మండల టిడిపి అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ రెడ్డికి ఆదివారం అందించారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ హఠాత్తుగా సంభవించిన విపత్తులో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ టిడిపి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వరద బాధితులకు సాయం చేసేందుకు ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు దేశం నలుమూలలు, రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఉద్యోగులు తమ వేతనాల నుండి సాయం అందిస్తున్నారని, అందుబాటులో ఉన్నవాళ్లు ప్రత్యక్షంగా నిత్యావసర సరుకులు అందించి సేవా తత్పరతను చాటుతున్నారని అభినందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని వీధుల్లో 74 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు నాయుడు పర్యటించి వారికి అందుతున్న సహాయ సహకా రాలపై ఆరా తీస్తున్నారని, రాత్రింబవళ్లు కష్టపడి ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించి సకా లంలో ప్రజలకు ఉపశమనం కల్పించారని ప్రశంసించారు. డ్రోన్ల ద్వారా బాధితులకు సరకుల పంపిణీ చేశారన్నారు. విపత్తులు, ఆపద వేళల్లో సేవాగుణాన్ని చాటుకునే

చెక్కును అందిస్తున్న షేక్ జలీల్ అహ్మద్

షేక్ జలీల్ అహ్మద్ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పిలుపు మేరకు ఇక్కడి నాయకులు విజయవాడలో సహాయక చర్యల్లో నిమగ్నమవుతున్న నేపథ్యంలో 25వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో సిఎం సహాయ నిధికి అందించాలని ఆ పార్టీ టిడిపి కోట మండల అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ రెడ్డికి ఆయన అందించారు.

గూడూరు టౌన్ : గూడూరు బనిగి సాహెబ్ పేట టిడిపి నాయకులు లక్షాపదివేల రూపాయల చెక్కును గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు ఆదివారం అందించారు. బలిజ కమ్యూనిటీలో 90 శాతం మంది ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచేందుకు సహకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. గూడూరు పట్టణంలోని సుందర్ మహల్ కాంప్లెక్స్ లో బలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి ఇవ్వాలని కోరుతూ 2 లక్షల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యేకు అందించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రమణ రెడ్డి 55 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యేకి అందించారు. ఈ కార్యక్రమంలో చదలవాడ హరిబాబు , శీలం కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించడం అందరి బాధ్యత: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉంటుందని అలాంటి గురువులను గౌరవించడం అందరి బాధ్యత అని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. గూడూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఉపాధ్యాయులను సన్మానించి వారి నుండి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైందని అలాంటి ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహోన్నతుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని ఆయన పుట్టిన రోజును దేశ వ్యాప్తంగా

గురువులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహిం చుకోవడం ఆయనకు ఇచ్చే గౌరవం గా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రగతి సేవాసంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ఉపాధ్యాయు లు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

టీచర్ రెడ్డప్ప నాయుడుకి అరుదైన గౌరవం

రెడ్డప్పనాయుడుని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఎర్రావారిపాళ్యం మండలం బోడెవాండ్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ రెడ్డప్ప నాయుడుకి అరుదైన గౌరవం దక్కింది. ఆదివారం తిరుపతి యూత్ హాస్టల్ లో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి సన్మానం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా బోడెవాండ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల టీచర్ రెడ్డప్ప నాయుడుని 'గురుదేవోభవ' జాతీయ పురస్కారంతో సత్కరించారు. ఈయన 15 ఏళ్లుగా గణిత శాస్త్రంలో విద్యార్థులకు ఉన్నత విలువలతో బోధిస్తున్నారు. ఈయన దగ్గర పాఠాలు నేర్చుకున్న సుమారు పది మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. చిన్నగొట్టిగల్లు మండలం గాండ్లపల్లి ప్రాథమిక పాఠశా లలో పనిచేస్తున్న గీతారాణి, కొమ్మిశెట్టివారిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న విజయ కుమారిలకు 'వే ఫౌండేషన్' అధ్యక్షులు పైడి అంకయ్య ఆధ్వర్యంలో పురస్కా రాలు ఇచ్చారు. తుడా బిసి వెంకట నారాయణ ముఖ్య అతిథిగా హాజరైన టీచర్లకు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

శ్రీకాళహస్తి: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూనాటి సురేష్ ను టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దసరథాచారి ఆదివారం ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు రాష్ట్రం నుంచి ఇద్దరే ఎంపిక కాగా, వారిలో ఒకరు శ్రీకాళహస్తి వాసి కావడం మనందరికీ గర్వకారణం అని దశరధాచారి పేర్కొన్నారు.

ఉషారాణికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

ప్రజాశక్తి- చిన్నగొట్టిగల్లు: స్థానిక భాకరాపేటకు చెందిన రచయిత్రి ధనాసి ఉషారాణి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. తెలుగు రచయితల సంఘం చిత్తూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం రచయిత్రి ధనాశి ఉషారాణి జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. విద్యా రంగం, సేవా రంగంలో అందించిన విశిష్ట సేవలకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, సినీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ , కన్నడ నటి సీతమ్మ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు రచయితల సంఘం

అధ్యక్షులు పనసల హరికృష్ణారెడ్డి , రఘుపతి నిర్వహించిన జాతీ య కవి సమ్మేళ నంలో వంద మంది కవులు ఉత్తమ ఉపాధ్యా య పురస్కారం అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం సంతోషంగా వుందని రచయిత్రి ఉషారాణి అన్నారు.

గూడూరు సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీవో కిరణ్ కుమార్ సబ్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా

బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా

మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ట్రైనింగ్ కలెక్టర్‌గా తాను పని చేశానన్నారు. మొదటి పోస్టింగ్ గూడూరు సబ్ కలెక్టర్ గా వచ్చానని తెలిపారు. డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అందరూ సహకరించాలని కోరారు. అనంతరం తహశీల్దార్లతో సమావేశం అయ్యారు.

రోడ్లన్నీ గుంతలమయం..!

- కానరాని పరిష్కారం..
- స్పందించని ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఇబ్బందుల్లో వాహన చోదకులు, ప్రజలు

ప్రజాశక్తి -కోట : కోట పట్టణంలో రహదారులు గుంతల మయంగా మారి అధ్వానంగా మారాయి. దీంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారులు అధ్వానంగా మారడంతో రహదారులకు మోక్షం ఎప్పుడొస్తుందోనని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోట ఆర్‌టిసి బైస్టాండు నుంచి కోట క్రాస్ రోడ్డు వరకు రహదారి అధ్వానంగా మారింది. అడుగడుగునా గుంతలు వుండడంతో ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు అనుక్షణం నరకయాతన అనుభవిస్తున్నామని వాపోతున్నారు. ప్రస్తుతం గుంతల్లో నీరు లేని కారణంగా ప్రయాణికులు అప్రమత్తంగా చూస్తూ వాహనాల్లో ప్రయాణిస్తున్నారు. అదే వర్షం పడితే గుంతలు ఎక్కడ వున్నాయో.. ఎలా వున్నాయో కూడా పరిశీలించలేని పరిస్థితుల్లో ప్రమాదాలకు గురయ్యే దుస్థితి నెలకొందని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు ఇలాగే వుంటే ద్విచక్ర వాహనాలు తిరగలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు ఏ మాత్రం స్పందించడంలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఆర్అండ్‌బి అధికారులు అప్పుడప్పుడూ తూతూ మంత్రంగా మరమ్మతులు చేస్తున్నారు తప్ప శాశ్వత మరమ్మతులు చేపట్టడంలేదని పేర్కొంటున్నారు. రోడ్డు మరమ్మతులు శాశ్వతంగా చేపడితే ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి పరిష్కారం లభిస్తుందని ప్రజలు అంటున్నారు. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయించండి..

కోట ఆర్‌టిసి బస్టాండ్ నుండి కోట క్రాస్ రోడ్డు వరకు మొత్తం గుంతలు మయంగా మారింది. ఈరోడ్డుకు త్వరలో మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుని పరిష్కరించాలి

- కర్లపూడి పోలయ్య, బిఎస్‌పి గూడూరు డివిజన్ కోశాధికారి.

అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలి: సిఐ

ప్రజాశక్తి- సత్యవేడు: వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసు కోకుండా చూడాలని సత్యవేడు సిఐ మురళినాయుడు కోరారు. వినాయక చవితి సందర్భంగా వాడ వాడలా ఏర్పాటు చేసిన వినా యక మండపాలను సీఐ పరిశీలించి సంబంధిత నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. ఇందులో భాగంగా సత్యవేడు మండలం వెంకటరాజులకండ్రిగలో చలువ పందిళ్లలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమను, పరిసరాలను సీఐ పరిశీలించారు. వినాయక మండపం వద్ద రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఒకరిద్దరూ ఉండాలన్నారు. వినాయక పూజలు చేసేటప్పుడు నిప్పురవ్వలు ఎగిసి పడ కుండా జాగ్రత్త వహించాలన్నారు. నిమజ్జనానికి ఒకరోజు ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజా రవాణాకు అంతరాయం లేకుండా వినాయక ప్రతిమలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని సూచించారు.

బిసి కులగణన చేయాలి

వినాయకునికి వినతి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్‌లో తక్షణమే బిసి కులగణన చేసే బుద్ధి పాలకులకు ప్రసాదించాలని ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి ఆదివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులగణన చేసి అత్యంత వెనుకబడిన బిసి కులాల అభివృద్ధికి, బిసి హాస్టల్స్ కి శాశ్వత భవనాలు నిర్మించేందుకు, బీసీ హాస్టల్ విద్యార్థులకి మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచే విధంగా పాలకుల బుద్ధి మార్చాలని వినాయకుని విగ్రహాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డాన్ ఏజరా, ఆదర్శ్, ఫిరోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఏపీ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణలో భాగం గా చేపడుతున్న 'పొలం పిలుస్తోంది' వాల్ పోస్టర్లను మండల వ్యవసాయ అధికారు లతో కలిసి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడమాలపేట మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి సాధించి రైతుల నికర ఆదాయం పెంచడానికి వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రతి మంగళవారం, బుధవారం ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. రైతులు ఆధునిక పరిజ్ఞానం ద్వారా వ్యవసాయ మెలకువలు తెలుసుకొని అధిక పంట దిగుబడి సాధించి తమ ఆదాయం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరి ఏవో రాఘవ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ బలోపేతానికి కృషి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఘన చరిత్ర కలిగిన పార్టీ అని, ఆ పార్టీ ఆధ్వర్యంలో దేశానికి ఎన్నో బహుళార్థక ప్రయోజనాలు చేకూరాయన్నారు. ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో 2029లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా జిల్లా పార్టీ క్యాడర్ లోని ముఖ్యులను అందరిని కలుపుకొని ముందుకు వెళతామన్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్‌కు, జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చిరంజీవి, నాని, దాము, వేలురెడ్డి, వెంకటేష్, భాస్కర్ పాల్గొన్నారు.

ఉచిత చికిత్స

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఫిజియో థెరపీ డే సందర్భం గా డాక్టర్ గీత అడ్వాన్స్ ఫిజియో థెరపీ క్లినిక్ ఆధ్వర్యంలో రోగులకు ఆదివారం ఉచితంగా చికిత్స చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గీత మాట్లాడుతూ ఫిజియోథెరపీ విధానం వల్ల మెడిసిన్ లేకుండా, శస్త్ర చికిత్స లేకుండా కేవలం ఫిజియోథెరపీ వల్ల పూర్తి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఆదివారం ఉచితంగా ఫిజియోథెరపీ చికిత్స చేస్తామని తెలిపారు. వివరాలకు డాక్టర్ గీత అడ్వాన్స్ ఫిజియో థెరపీ క్లినిక్, కార్వేటి నగరం రోడ్డులోని పద్మావతి హాస్పిటల్ వెనుక సంప్రదిం చాలన్నారు. ఫోన్ 8639222291, 8179178175 లను సంప్రదించవచ్చున్నారు.